క్లుప్తంగా

పరిసరాలను శుభ్రంగా ఉంచాలి



ఆర్మూర్‌టౌన్‌: ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సీనియర్‌ సివిల్‌ జడ్జి నసీం సుల్తాన, జూనియర్‌ సివిల్‌ జడ్జి వేముల దీప్తి అన్నారు. పట్టణంలోని కోర్టు ఆవరణలో శనివారం స్వచ్ఛభారత్‌ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ ప్లాస్టిక్‌ వస్తువులను నిషేధించాలని, తమ ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. అనంతరం కోర్ట్‌ ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను, పరిసరాలను బార్‌ అసోసియేషన్‌ సభ్యులతో కలిసి శుభ్రం చేశారు.బార్‌ అసోసియేషన్‌ సభ్యులు, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

‘టవర్‌’ ఏర్పాటు చేయాలి



నవీపేట: మండలంలోని మారుమూల గ్రామమైన నందిగామ గ్రామంలో బీఎస్‌ఎన్‌ఎల్‌ టవర్‌ను ఏర్పాటు చేయాలని నందిగామ గ్రామస్తులు కోరారు. ఈమేరకు వారు శని వారం ఎంపీ అర్వింద్‌కు వినతిపత్రం సమర్పించారు. ఎలాంటి ఇంటర్‌నెట్‌ లేకపోవడంతో రేషన్‌ సరుకులు, పింఛన్‌ల పంపిణీ సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. జనచైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంజీవ్‌, గ్రామ పెద్దలు భూంరావ్‌, మహేష్‌ ఉన్నారు.

గట్టి నిఘా ఉంచాలి



రుద్రూర్‌: ఇసుక అక్రమ రవాణ జరుగకుండా కట్టుదిట్టమైన నిఘా ఉంచాలని బోధన్‌ సబ్‌ కలెక్టర్‌ వికాస్‌ మహతో సూచించారు. పోతంగల్‌ మండల శివారులోని మంజీరా నది సమీపంలో ఉన్న చెక్‌పోస్టును శనివారం ఆయన తనిఖీ చేశారు. అంతకుముందు మండలంలోని హెగ్డోలి శివారులో ఏర్పాటు చేయనున్న పెట్రోల్‌ బంక్‌ స్థలాన్ని పరిశీలించారు. పెట్రోల్‌ బంక్‌ ఏర్పాటుకు కావాల్సిన పరిస్థితులు ఉన్నాయా? నిమయనిబంధనలు పాటిస్తున్నారా? అనే విషయాలను పరిశీలించారు. తహసీల్దార్‌ మల్లయ్య, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

దంపతులకు కౌన్సెలింగ్‌

బోధన్‌టౌన్‌: పట్టణంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ మీడియేషన్‌ సెంటర్‌లో ఓ దంపతులకు సెంటర్‌ సభ్యులు శనివారం కౌన్సెలింగ్‌ నిర్వహించారు. వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని ఏకచక్రనగర్‌కు చెందిన హేమలత రాజు భార్యాభర్తలు. వీరు తగాదాలతో దూరం కావడంతో హేమలత కమ్యూనిటీ మీడియేషన్‌ సెంటర్‌ను ఆశ్రయించింది. దీంతో కమ్యునిటీ మీడియేషన్‌ సెంటర్‌ మీడియేటర్‌ పద్మాసింగ్‌ ఇద్దరికి కౌన్సెలింగ్‌ నిర్వహించారు. అనంతరం ఇద్దరు గొడవ పడకుండా మంచిగా ఉండాలని సూచించారు. సెంటర్‌లో సమస్య పరిష్కారం కావడంపై దంపతులకు ఐదో అదనపు జిల్లా న్యాయమూర్తి, న్యాయ సేవా సంస్థ మండల చైర్మన్‌ రవికుమార్‌ అవార్డును అందించారు. సుజాత, రాజేందర్‌ సింగ్‌ ఉన్నారు.

వజ్రోత్సవాలు ఘనంగా నిర్వహించాలి



రుద్రూర్‌: సార్వజనిక్‌ గణేష్‌ మండలి వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలని స్థానికులు నిర్ణయించారు. మండల కేంద్రంలోని సిద్ధివినాయకుని మండపంలో శనివారం శ్రీ సార్వజనిక్‌ గణేష్‌ మండలి నవరాత్రి ఉత్సవాల పూర్ణాహుతి (శేదార్థి) కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవాలకు సంబంధించిన ఆదాయ, వ్యయాలను గూర్చి అధ్యక్షుడు చిదుర వీరేశం వివరించారు. అనంతరం రాబోవు నవరాత్రి ఉత్సవాల నాటికి 75 సంవత్సరాలు పూర్తవుతున్నందున వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలని తీర్మానించారు. 74వ వార్షికోత్సవం విజయవంతం కావడానికి సహకరించిన మాజీ ప్రజాప్రతినిధులు, దాతలను సన్మానించారు. అనంతరం మహా అన్నదానం ఏర్పాటు చేశారు. నాయకులు సుజాత నాగేందర్‌, గంగారాం, రాము, వీరేశం, సాయిలు, పుష్పలత ఉన్నారు.

ఫిజియోథెరపీపై అవగాహన

వేల్పూర్‌: మండల విద్యావనరుల కేంద్రంలో శనివారం ఫిజియోథెరపీపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఈవో రేణుక మాట్లాడుతూ.. ప్రతివారం నిర్వహించే ఉచిత ఫిజియోథెరపీ కార్యక్రమాన్ని దివ్యాంగ పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఫిజియోథెరపీ వైద్యుడు రమేశ్‌ మాట్లాడుతూ.. ఫిజియోథెరపీని సక్రమంగా వినియోగించుకుంటే అంగవైకల్యం తగ్గుతుందన్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుక్కలకు రేబిస్‌ టీకాలు తప్పనిసరి



మాక్లూర్‌లో..



పెర్కిట్‌ పశు వైద్యశాలలో పెంపుడు కుక్కలకు రేబిస్‌ టీకాలను వేస్తున్న వెటర్నరీ వైద్య సిబ్బంది

సాక్షి నెట్‌వర్క్‌: ఇంట్లోని పెంపుడు జంతువులకు తప్పకుండా రేబిస్‌ టీకాలను వేయించాలని పశు వైద్య సిబ్బంది సూచించారు. ఆర్మూర్‌, బాల్కొండ, బోధన్‌ నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో శనివారం పశువైద్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ రేబిస్‌ దినోత్సవాన్ని పురస్కరించుకుని కుక్కలకు ఉచితంగా టీకాలు వేశారు. వైద్యశాఖ అధికారులు మాట్లాడుతూ.. పెంపుడుకుక్కల యజమానులు వారి పెంపుడు కుక్కలను వైద్యశాలకు తీసుకవచ్చి రేబిస్‌ టీకాలను వేయించాలన్నారు. ఈ టీకాలు వేయించడం ద్వారా రేబిస్‌ వ్యాధిని అరికట్టవచ్చన్నారు. కార్యక్రమంలో ఆయా మండలాల పశువైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



బాల్కొండలో..



కమ్మర్‌పల్లిలో..



రుద్రూర్‌ గ్రామంలో..

అర్హులందరికీ ఇళ్లు అందిస్తాం

- ఆర్మూర్‌ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి
- నందిపేట్‌లో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



నందిపేటలో లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి

నందిపేట్‌(ఆర్మూర్‌): అర్హులైన పేదలందరికీ ఇళ్లను ఇప్పిస్తామని, ఎవరు ఆందోళన చెందవద్దని ఆర్మూర్‌ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం ఆయన కల్యాణ లక్ష్మి, షాదీముబారక్‌ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదవారి సంక్షేమమే తనకు ముఖ్యమని అందుకే దగ్గరుండి చెక్కులను అందజేస్తున్నానన్నారు. ఎవరికైన కల్యాణలక్ష్మి డబ్బులు రాకపోతే తన దృష్టికి తీసుకురావాలని వారికి ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. వచ్చే సంవత్సరం జనవరి నుంచి ఇళ్ల స్థలాలు, ఇళ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. త్వరలోనే ఆర్మూర్‌ నియోజకవర్గంలోని 87 గ్రామాలలోని అర్హులకు ఇళ్లు మంజూరు అవుతాయని వెల్లడించారు. అలాగే వచ్చే నెల 16నుంచి రేషన్‌కార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు.అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అయిలాపూర్‌ గ్రామంలో వసతి గృహం భవన నిర్మాణానికి రూ 2.49 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. తహసీల్దార్‌ ఆనంద్‌కుమార్‌, డిప్యూటీ తహసీల్దార్‌ వసంతరావు, బీజేపీ మండల అధ్యక్షుడు భూతం సాయరెడ్డి, సురేందర్‌, మాజీ ఎంపీటీసీ రాజు, నర్సగౌడ్‌, నాగసురేష్‌, లక్కంపల్లి చిన్నయ్య, నాయకులు పాల్గొన్నారు.

వదంతులు నమ్మవద్దు



మాట్లాడుతున్న పద్మాశరత్‌ రెడ్డి

బోధన్‌టౌన్‌(బోధన్‌): హైదరాబాద్‌లో కొనసాగుతున్న హైడ్రా కూల్చి వేతలు బోధన్‌ మున్సిపాలిటీ పరిధిలో కూడా జరుగుతాయని వస్తున్న పుకార్లను ప్రజలు నమ్మవద్దని మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ తూము పద్మాశరత్‌రెడ్డి అన్నారు. బోధన్‌ మున్సిపల్‌ కార్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. చైర్‌పర్సన్‌ సమావేశంలో మూడు ఎజెండా అంశాలు పొందుపర్చగా సభ్యులు అమోదం తెలిపారు. అనంతరం చైర్‌పర్సన్‌ మాట్లాడుతూ.. హైదరాబాద్‌ పట్టణంలో అక్రమ కట్టడాలపై హైడ్రా కొరడా జులిపిస్తుందని, బోధన్‌ పట్టణంలో సైతం హైడ్రా మాదిరి కూల్చి వేతలు నిర్వహిస్తుందని కొందరు ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారన్నారు. ఈ ప్రచారం, పుకార్లను ప్రజలు నమ్మరాదని పేర్కొన్నారు. మున్సిపల్‌ కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా ప్రదర్శన

బాల్కొండ: మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఓటర్ల తుది జాబితాను ఆయా జీపీ కార్యాలయాల్లో ప్రదర్శించారు. రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఈ తుది జాబితాలోని పేర్లు గల ఓటర్లు అర్హులు అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్‌ కార్యాలయం వద్ద కూడ ప్రదర్శించినట్లు అధికారులు తెలిపారు. ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీవో గంగామోహన్‌, కార్యదర్శి రజనీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్మూర్‌ మండలంలో..



పెర్కిట్‌(ఆర్మూర్‌): ఆర్మూర్‌ మండలంలోని ఓటర్ల తుది జాబితాను ఆయా గ్రామ పంచాయతీల్లో ప్రదర్శించినట్లు ఎంపీడీవో సాయిరాం శనివారం తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఓటరు జాబితాను సిద్ధం చేసినట్లు తెలిపారు.

సంక్షిప్తం

ఆర్మూర్‌ ఏసీపీ బాధ్యతల స్వీకరణ

ఆర్మూర్‌ టౌన్‌: ఆర్మూర్‌ నూతన ఏసీపీగా వెంకటేశ్వర్‌రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆర్మూర్‌ ఎస్‌హెచ్‌వె రవికుమార్‌ నూతన ఏసీపీకి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

నియామకం

డొంకేశ్వర్‌(ఆర్మూర్‌): పీఆర్టీయూ డొంకేశ్వర్‌ మండల శాఖ అధ్యక్షుడిగా కొండా రాజేశ్వర్‌ నియమితులయ్యారు. శనివారం నిర్వహించిన జిల్లా కమిటీ కార్యవర్గ సమావేశంలో ఆయనకు జిల్లా నాయకులు నియామక పత్రం అందజేశారు.

పాఠశాలకు వాటర్‌ ప్యూరిఫయర్‌ అందజేత

పెర్కిట్‌(ఆర్మూర్‌): చేపూర్‌ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు లింగం గౌడ్‌ శనివారం రూ.65 వేల విలువ గల వాటర్‌ ప్యూరిఫయర్‌ను వితరణ చేశారు. ఆర్మూర్‌ ఎస్‌హెచ్‌వో రవి కుమార్‌ ముఖ్య అతిథిగా హాజరై ప్యూరిఫయర్‌ను ప్రారంభించారు. ఎంఈవో రాజగంగారం, హెచ్‌ఎం చేతన కుమారి, రిషిత హాస్పిటల్‌ డాక్టర్‌ వెంకట్‌ గౌడ్‌, రవి గౌడ్‌, ఇందూర్‌ సాయన్న, జన్నెపల్లి గంగాధర్‌, డిష్‌ రాజు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన కాంగ్రెస్‌ నేతలు

మాక్లూర్‌: పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ను శనివారం హైదరాబాద్‌లో మండల కాంగ్రెస్‌ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మండలంలో పార్టీ స్థితిగతులను వివరించారు. నాయకులు రవిప్రకాష్‌, జైల్‌సింగ్‌, పురుషోత్తం, రెడ్డి నర్సయ్య, స్వామి ఉన్నారు.

రెంజర్ల విద్యార్థికి అవార్డు

బాల్కొండ: ముప్కాల్‌ మండలం రెంజర్ల ప్రభుత ఉన్నత పాఠశాల విద్యార్థి అనిరుద్‌ గతేడాది ఎస్సెస్సీలో 9.7 జీపీఏ సాధించారు. ఈసందర్భంగా సూర్యవంశ ఎడ్యుకేషన్‌ సొసైటీ ఆఫ్‌ హైదరాబాద్‌ వారు విద్యార్థికి అవార్డు అందించారు. విద్యార్థిని ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

ఎంఈవోగా బాధ్యతల స్వీకరణ

పెర్కిట్‌(ఆర్మూర్‌): ఆలూర్‌ ఎంఈవోగా మేస నరేందర్‌ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఇంచార్జీ ఎంఈవోలకు సన్మానం..

బాల్కొండ/నవీపేట: ముప్కాల్‌, మెండోరా మండలాల ఇన్‌చార్జి ఎంఈవోలుగా బాధ్యతలు స్వీకరించిన జక్కుల రవికుమార్‌, దేగం శ్రీనివాస్‌లను, కాంప్లెక్స్‌ హెచ్‌ఎంలు గంగారాం, సుభాలను పీఆర్టీయూ ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. నవీపేట ఇన్‌చార్జి ఎంఈవోగా సక్కి అశోక్‌ శనివారం బాధ్యతలు స్వీకరించగా, పీఆర్టీయూ నాయకులు సన్మానించారు. సంఘ నాయకులు పాల్గొన్నారు.

సీఐలకు సన్మానం

బోధన్‌టౌన్‌(బోధన్‌): బోధన్‌ పట్టణ సీఐ వెంకటనారాయణ, రూరల్‌ సీఐ విజయ్‌కుమార్‌లను శనివారం ఎమ్మార్పీఎస్‌ నాయకులు సన్మానించారు. నాయకులు భూమయ్య, పోశెట్టి, చంద్రయ్య, అబ్బయ్య, బొడ్డురవి, ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ఎడపల్లి(బోధన్‌): ఇటీవల నిర్వహించిన జిల్లా యువజనోత్సవ పోటీల్లో ఎడపల్లి గురుకుల పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్‌ గంగశంకర్‌ శనివారం తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థినులు రుచిత, పూజలను పాఠశాల సిబ్బంది అభినందించారు.

మామిడిపల్లిలో జ్వర సర్వే

పెర్కిట్‌(ఆర్మూర్‌): ఆర్మూర్‌ మున్సిపల్‌ పరిధిలోని మామిడిపల్లిలో శనివారం గోవింద్‌పేట్‌ పీహెచ్‌సీ వైద్యాధికారిణి మానస ఆధ్వర్యంలో జ్వరం సర్వే నిర్వహించారు. జక్కుల మోహన్‌, సుభద్ర, రమ, నవ్య, మమత తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌లో ఎగ్జిబిషన్‌ ప్రారంభం

బోధన్‌టౌన్‌(బోధన్‌): పట్టణంలోని ప్రభుత్వ జూనియర్‌ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను శనివారం రాత్రి మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ తూము పద్మాశరత్‌రెడ్డి, ఏఎంసీ చైర్‌పర్సన్‌ అంకు సంధ్యా దామోదర్‌ ప్రారంభించారు. నాయకులు పాషా మోయినొద్దీన్‌, విష్ణు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు

బోధన్‌రూరల్‌: మంజీర నది నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఇసుక టిప్పర్‌ను ఎస్సై మచ్చేందర్‌ రెడ్డి శనివారం పట్టుకున్నారు. టిప్పర్‌ను పోలీస్‌ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు.

కులమతాల నిర్మూలన కోసం పోరాడాలి

బోధన్‌రూరల్‌: నేటి పాలకవర్గాలు ప్రోత్సహిస్తున్న కుల, మతాలను నిర్మూలనకు ప్రజలంతా ఐక్యమై పోరాడాలని సీపీఐ (ఎంఎల్‌ మాస్‌లైన్‌ ప్రజాపంథా) రాష్ట్ర నాయకులు ప్రభాకర్‌ పిలుపునిచ్చారు. మండలంలోని ఊట్‌పల్లి గ్రామంలో శనివారం మండల కమిటీ ఆధ్వర్యంలో ‘కుల, మత సమానత్వం కోసం పోరాడుదాం’ అనే సదస్సు నిర్వహించారు. ప్రభాకర్‌ మాట్లాడుతూ.. జ్యోతిబా పూలే స్థాపించిన సత్యశోధక్‌ సమాజ్‌ లక్ష్యసాధన కోసం ప్రజలు పోరాడాలన్నారు. నాయకులు గంగాధర్‌, మల్లేష్‌, నాగమణి, ఇర్షద్‌, కాందారే శంకర్‌, గుమ్మల గంగాధర్‌ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



బోధన్‌టౌన్‌(బోధన్‌): మత్తు పదార్థాలైన గుట్కా, గంజాయి, మద్యానికి యువత దూరంగా ఉండాలని సీఐ వెంకటనారాయణ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్‌ కళాశాలలో శనివారం ఆయన విద్యార్థులకు ట్రాఫిక్‌, డ్రగ్‌ అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్‌ రూల్స్‌ ఖచ్చితంగా పాటించాలన్నారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు.

నందిపేటలో..

నందిపేట్‌(ఆర్మూర్‌): మండల కేంద్రంలోని పాలిటెక్నిక్‌ కళాశాల విద్యార్థులకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పలు అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ట్రాఫిక్‌ నిబంధనలు, డ్రగ్స్‌, ర్యాగింగ్‌, మహిళా భద్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్‌ రాజ్‌కుమార్‌, పోలీస్‌ సిబ్బంది వసంతరావు, లింగం, విఠల్‌, రాజేష్‌ పాల్గొన్నారు.

ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి



కమ్మర్‌పల్లి: రుణమాఫీ కానీ రైతులకు ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని కమ్మర్‌పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏకగ్రీవ తీర్మాణం చేసింది. మండలకేంద్రంలో శనివారం సొసైటీ చైర్మన్‌ రేగుంట దేవేందర్‌ అధ్యక్షతన సొసైటీ మహాజన సభ నిర్వహించారు. సమావేశంలో డైరెక్టర్లు, రైతులు పాల్గొని, పలు అంశాలపై చర్చించి తీర్మాణాలను ఆమోదించారు. అనంతరం సీఈవో శంకర్‌ సంఘం ఆర్థిక లావాదేవీలను చదివి వినిపించారు. అలాగే కోనసముందర్‌లో సొసైటీ మహాజన సభ చైర్మన్‌ సామ బాపురెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సంఘంలో జరిగిన అక్రమాలపై సీఈవో రాజేశ్వర్‌పై విచారణ జరిపించాలని తీర్మాణం చేసినా, ఇప్పటికీ విచారణ జరగలేదని సభ్యులు, రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోమారు తీర్మాణం చేశారు.

క్షణికావేశంలో కేసులపాలు కావొద్దు

ఆర్మూర్‌టౌన్‌: క్షణికావేశంలో కేసుల పాలు కావొద్దని, కక్షిదారులు పంతాలకు పోకుండా రాజీ మార్గాన్నే ఎంచుకోవాలని ఆర్మూర్‌ కోర్టు సీనియర్‌ సివిల్‌ జడ్జి నసీం సుల్తాన అన్నారు. ఆర్మూర్‌ కోర్టులో శనివారం జాతీయ లోక్‌అదాలత్‌ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ.. కక్షి దారులు రాజీ కుదుర్చుకుంటే రాజమార్గం ఏర్పడుతుందని, కేసులు సత్వరమే పరిష్కారమవుతాయని అన్నారు. సబ్‌ కోర్టు సివిల్‌ కేసులు 2, బ్యాంకు 258, జూనియర్‌ సివిల్‌ జడ్జి వేముల దీప్తి ఆధ్వర్యంలో పీడీఎం కోర్టు ఎంసీలు 3, క్రిమినల్‌ కేసులు 130, ఏడీఎం కోర్టు క్రిమినల్‌ కేసులు 87, సెకండ్‌ క్లాస్‌ కోర్టులో 3700 కేసులను పరిష్కరించారు. అడిషనల్‌ పీపీ శ్రీనివాస్‌ ఖాండేశ్‌, బార్‌ అసోసియేషన్‌ అధ్యక్షుడు తెడ్డు నర్సయ్య, ఉపాధ్యక్షుడు పోడేటి శంకర్‌, కార్యదర్శి అరుణ్‌, న్యాయవాదులు పాల్గొన్నారు.

బోధన్‌లో 5,934 కేసుల పరిష్కారం

బోధన్‌టౌన్‌: బోధన్‌ కోర్టులో శనివారం నిర్వహించిన లోక్‌ అదాలత్‌లో 5934 కేసులను పరిష్కరించినట్లు ఐదవ అదనపు జిల్లా న్యాయమూర్తి, న్యాయ సేవా సంస్థ చైర్మన్‌ రవికుమార్‌ తెలిపారు. ప్రభుత్వానికి జరిమాన రూపంలో రూ. 6,94,470 ఆదాయం సమకూరిందని అన్నారు. న్యాయమూర్తులు అజయ్‌ కుమార్‌, పూజిత, సాయిశివ, శేషసాయితల్ప, సభ్యులు మధుసింగ్‌, మారుతి రావు కన్నా, సీహెచ్‌ హన్మంతరావు, కళ్యాణి, బార్‌ప్రతినిధులు ఉన్నారు.

విద్యాసంస్థల్లో బతుకమ్మ సంబురాలు



బోధన్‌లో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు



ఎత్తొండ గ్రామంలో..

పెర్కిట్‌/రుద్రూర్‌/బోధన్‌టౌన్‌): ఆర్మూర్‌, బాల్కొండ, బోధన్‌ నియోజకవర్గాల్లోని పలు ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థల్లో శనివారం బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యాసంస్థల యాజమాన్యం, విద్యార్థులు తీరొక్క పూలతో బతుకమ్మలను అలంకరించి, తెలంగాణ సంస్కృతి ఉట్టిపడే విధంగా బతుకమ్మ ఆటపాటలతో అలరించారు. అనంతరం బతుకమ్మలను స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు.



చేపూర్‌లో బతుకమ్మలతో విద్యార్థులు

భగత్‌సింగ్‌కు ఘన నివాళి



చందూర్‌లో భగత్‌సింగ్‌ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న సీపీఎం నాయకులు



పచ్చలనడ్కుడలో కాంగ్రెస్‌ ఆధ్వర్యంలో..

వేల్పూర్‌/మాక్లూర్‌/వర్ని: స్వాతంత్య్ర సమరయోధుడు భగత్‌ సింగ్‌ జయంతిని శనివారం ఆర్మూర్‌, బాల్కొండ, బోధన్‌ నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా మండలాలు, గ్రామాల్లో భగత్‌సింగ్‌ విగ్రహాలు, చిత్రపటాలకు వివిధ పార్టీల నాయకులు, ప్రజలు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ.. స్వాతంత్య్రం కోసం ప్రాణాలను త్యాగం చేసిన వీరుడని కొనియాడారు. చందూర్‌లో సీపీఎం ఏరియా కార్యదర్శి నన్నేసాబ్‌ మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని మర్రి బోగడ కాలనీ పేరును భగత్‌ సింగ్‌ కాలనీగా నామకరణం చేశామన్నారు.

పౌష్టికాహారాన్ని తీసుకోవాలి



మెండోరాలో మాట్లాడుతున్న ఐసీడీఎస్‌ సూపర్‌వైజర్‌ మాధవి



నందిపేటలో గర్భిణులకు సీమంతాలు చేస్తున్న ఐసీడీఎస్‌ అధికారులు



పెర్కిట్‌లో..

బాల్కొండ/పెర్కిట్‌/బోధన్‌ రూరల్‌/నందిపేట్‌: గర్భిణులు, బాలింతలు నిత్యం పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్‌ సూపర్‌వైజర్‌ మాధవి అన్నారు. మెండోరా మండల కేంద్రంలో శనివారం ఐసీడీఎస్‌ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. అలాగే ఆర్మూర్‌ మున్సిపల్‌ పరిదిలోని పెర్కిట్‌లోనూ అధికారులు పోషణ మాసోత్సవం నిర్వహించారు. పౌష్టికాహారంపై బాలింతలు, చిన్నారులు, గర్భిణులకు అవగాహన కల్పించారు. నందిపేటలోని అంగన్‌వాడీలో ఐసీడీఎస్‌ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవం నిర్వహించారు. గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారంపై సిబ్బంది అవగాహన కల్పించారు. అలాగే గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. బోధన్‌ మండలం అమ్దాపూర్‌లోనూ పోషణ మాసోత్సవం నిర్వహించారు. సూపర్‌వేజర్‌ రేఖ, అన్నపూర్ణ, సీహెచ్‌వో దేవన్న, పద్మావతి, కార్యదర్శులు మహేందర్‌, ఏఎం పద్మావతి, వైద్యసిబ్బంది ప్రణవ, మానస, ఎంపీడీవో వనజ, తార, అంగన్‌వాడీ టీచర్లు మమత, పద్మ, నర్మద, కవిత, రసజ్ఞ, సౌమ్య, రేణుక పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

పెర్కిట్‌(ఆర్మూర్‌): దేశంలో బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని పార్టీ జాతీయ నాయకులు లోక భూపతిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్‌ అన్నారు. మామిడిపల్లి 24వ వార్డులో శనివారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. నాయకులు బాశెట్టి రాజ్‌ కుమార్‌, కిరణ్‌ కుమార్‌, ఉదయ్‌గౌడ్‌, దక్షిణమూర్తి, సందీప్‌గుప్తా, చంద్రబోస్‌ పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ఆర్మూర్‌టౌన్‌: పట్టణంలోని రాంమందిర్‌, బాలుర ప్రభుత్వ పాఠశాలలో శనివారం మున్సిపల్‌ శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. స్వచ్ఛభారత్‌ మిషన్‌పై విద్యార్థులు వ్యాసాలను రాశారు. సానిటరి ఎస్సై గజనాంద్‌, పూర్ణమౌళి, సిబ్బంది, పాఠశాల హెచ్‌ఎంలు చలం, లక్ష్మీనర్సయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్‌



పీవీఆర్‌ మల్టీప్లెక్స్‌ (ఆర్మూర్‌)

- స్క్రీన్‌-1 – దేవర (తెలుగు) - 9.30, 4.05 10.40, మత్తు వదలరా - 2 (తెలుగు) - 1.05, 7.40
- స్క్రీన్‌-2 – దేవర(తెలుగు)-11.00, 02.35, 6.10, 9.45
- స్క్రీన్‌-3 – దేవర (తెలుగు) - 8.00, 11.35, 3.10, 6.45, 10.20
- స్క్రీన్‌-4 – సత్యం సుందరం- 11.00, 02.40, 6.20, 10.00

ఉషా ప్రసాద్‌ మల్టీప్లెక్స్‌ (గీతా ఏషియన్‌)

- స్క్రీన్‌-1 దేవర పార్ట్‌-1 (తెలుగు)-9.10 12.20 3.40 7.00 10.20
- స్క్రీన్‌-2 దేవర పార్ట్‌-1 (తెలుగు)- 1.30 7.30 10.40
- స్క్రీన్‌-3 సత్యం సుందరం(తెలుగు)- 12.35 4.00 7.20 10.40

పీవీఆర్‌ మల్టీప్లెక్స్‌ (వేణు మాల్‌)

- స్క్రీన్‌-1 దేవర పార్ట్‌-1(తెలుగు)- 11.15 2.50 6.25 10.00
- స్క్రీన్‌-3 మత్తువదలరా-02(తెలుగు)-12.30 3.00 6.00 9.00
- స్క్రీన్‌-4 సత్యం సుందరం (తెలుగు) - 11.00 2.40 6.20 10.00
- లలితామహల్‌ దేవర పార్ట్‌-1(తెలుగు)
- దేవి సత్యం సుందరం (తెలుగు)
- నటరాజ్‌ దేవర పార్ట్‌-1(తెలుగు)
- విజయ్‌ దేవర పార్ట్‌-1(తెలుగు)

మాంసం ధరలు

చికెన్‌	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్‌	200
		లైవ్‌	140
స్కిన్‌లెస్‌	240	మటన్‌	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్‌	78,400	వెండి (కిలో)	94,500
22 క్యారెట్స్‌	72,335		

– నిజామాబాద్‌ బిజినెస్‌